ముసలాయన్ని ప్రశ్నించాడు హరనాధరావు.

''ఔను బాబూ! ఈ వయసులో జారిపడితే ఏమవుతుందో అదే జరిగింది. పాదం చెక్కు కుపోయింది. ఇంకా నయం ఏ కాలో, చెయ్యో విరగలేదు. నా అదృష్టం బావుంది బాబూ'' అన్నాడు వృద్ధుడు.

''అయినా ఇటువంటి వాతావరణంలో మీరు ఎందుకండీ ఈ మార్కెట్‌కి వచ్చారు? ఈ వయసులో వచ్చి వుండకూడదు...'' సానుభూతితో అన్నాడు హరనాధరావు.

ఆ వృద్ధుడు హరనాధరావుకేసి అదోలా చూసి బరువుగా ఓ నిట్టూర్పు వదిలాడు.

''నేను రాకతప్పదు బాబూ! లేకపోతే నేను ఆకలితో వుండాలి ఈ వృద్ధాప్యంలో. ఆకలికి తట్టుకోలేను నాయనా. అందుకే జారి పడినా, బట్టలు బురదయినా నేనుమాత్రం మార్కెట్టుకి రావాల్సిందే. నా వృద్ధాప్యం గురించి, నా అసహాయత గురించి ఆలోచించేది ఎవరు బాబూ? ఇంటికి వెళ్ళి ఈ బురద కొట్టిన బట్టల్ని నేనే ఉతుక్కోవాలి. ఏం చేస్తాం? అది నా ఖర్మ నాయనా... వస్తాను మరి...'' కుంటుకుంటూ ముందుకు సాగిపోయాడు ఆ వృద్ధుడు.

అతని మాటల్లో పరిస్థితి, అతని మొహంలో ఆవేదన వ్యక్తమవుతోంది.

హరనాధరావుకి ఆ వృద్ధుడిపై సానుభూతి కలిగింది. కాని అతను చేయగలిగిందేముంది? సాంఘిక పరిస్థితులు కాలక్రమేణా ఇలా మారిపోతున్నందుకు బాధపడ్డాడు. అతనూ కుంటు కుంటూ వెళ్ళి, ఆకు కూరల షాపులో ఒక కట్ట తోటకూర కొనుక్కొని ఇంటి ముఖం పట్టాడు హరనాధరావు.

ఇంకా వర్షపు జల్లులు పడుతూనే ఉన్నాయ్.

☆☆☆

హరనాధరావు ఇల్లు చేరుకునే సరికి వర్షపు జల్లులు కాస్త ఉధృతమయ్యాయి. భర్త ఇంకా రాలేదేమిటి అని ఎదురు చూస్తున్న రాధిక అతనికి ఎదురొచ్చింది. భర్తని ఆ అవతారంలో చూసి, ఆమెకి ఒక పక్క నవ్వొచ్చింది, మరోపక్క బాధా కలిగింది. అయితే నవ్వలేకపోయింది భర్త బాధపడతారని.

''ఏమిటండీ ఈ వేషం? బట్టల నిండా ఆ బురద ఏమిటి? అలా కుంటుతూ నడుస్తున్నారేమిటి?'' ప్రశ్నల వర్షం కురిపిస్తూ కాయగూరల సంచీని అందుకుంది రాధిక.

హరనాధరావు గొడుగు ముడిచి గోడకి చేరవేశాడు.

''ఏమిటంటే ఏం చెప్పను రాధికా? ఇటువంటి వాతావరణంలో వెళ్ళనంటే నువ్వు ఊరుకోలేదు.. తప్పనిసరిగా వెళ్ళమన్నావు. ఓ మిత్రుడు నేను, రోడ్డు పక్కన నిల్చుని మాట్లాడుతూ వుంటే మా పక్క నుంచి వెళ్ళిన కారు కొంత బురద జల్లింది రాధికా! మార్కెట్టంతా బురదమయం. ఆ బురదలో నడుస్తూ ఓ ముసలాయన జారిపోయి నా మీద పడ్డాడు. నేనూ చతికిలపడ్డాను. నా బట్టలకి మరింత బురద అంటుకుంది. నా కాలుకి దెబ్బ తగిలింది. ఆ ముసలాయన పరిస్థితీ అదే. పాపం నడవలేక పోతున్నాడు రాధికా! నా మాటకేంగాని ఆ ముసలాయన స్థితి చూస్తే ఎంతో జాలి వేసింది.. అతను తప్పనిసరి పరిస్థితిలో మార్కెట్టుకి వచ్చినట్టు చెప్పాడు. అటువంటి వృద్ధుల్ని, ఇటువంటి వాతావరణంలో మార్కెట్టుకి పంపించిన వారిని అనాలి రాధికా'' కాస్తంత కోపంగానే అన్నాడు హరనాధరావు.

''సరేలెండి. ఒకరి విషయం మనకెందుకులానీ, మీ మాటల్లోని భావం నాకు అర్థం కాలేదనుకుంటున్నారా?'' అంది రాధిక గుంభనంగా.

''ఏం అర్థమయ్యింది నీకు?''

''ఆ ముసలాయన్ని మార్కెట్టుకి పంపించిన వారిని నిందిస్తూ మాట్లాడారు అంటే, పరోక్షంగా మిమ్మల్ని ఇటువంటి వాతావరణంలో మార్కెట్టుకి పంపించిన నన్ను నిందిస్తున్నారు కదండీ'' మొహం ముడుచుకుంటూ అంది రాధిక.

గతుక్కుమన్నాడు హరనాధరావు. నిజానికి అతని అభిప్రాయం అదికాదు. కేవలం ముసలాయన పట్ల గల సానుభూతితోనే అలా అన్నాడు.

''అబ్బే! అటువంటిదేం నా మనసులో లేదు రాధికా. నన్ను అపార్థం చేసుకోకు. కేవలం ఆ ముసలాయన మీది సానుభూతే నా చేత అట్లా అనిపించింది. నన్ను నమ్ము...'' అన్నాడు హరనాధరావు.

రాధిక సన్నగా నవ్వింది. భర్త మాటల్లోని నిజాయితీని నమ్మింది.

''సరేలెండి. ఏదిఏమైనా ఇటువంటి వాతావరణంలో మిమ్మల్ని మార్కెట్టుకి పంపించడం నాదే తప్పు. నన్ను క్షమించండి. ఆ దెబ్బకి కాస్త డెటాల్ రాసి వెళ్ళి స్నానం చేసి రండి. మీ బట్టలు బాత్రూమ్‌లో పడేయండి'' అంటూ కాయగూరల సంచి పట్టుకుని వంట గదికేసి దారితీసింది రాధిక.

నిండుగా నవ్వుకుంటూ లోపలికి నడచాడు హరనాధరావు.



'రేఖా'యణం

పెళ్లికాని ఆడ వారి దగ్గర బోల్డు థియరీలుంటాయి. (నేర్చుకోవాలే గానీ.) మీకెవరు చెప్పారు? అని లేడీస్ కోప్పడకండి. సీనియర్ హీరోయిన్ రేఖే ఇలా చెప్పింది. 'ప్రేమ, పెళ్లి రెండూ వేరే. అది తెలుసుకుంటే లైఫే హాపీ' అని కూడా అంటోంది. పెళ్లనేది డిస్కవరీ ఛానెలట. మరి ప్రేమంటే ఏమిటో చెప్పలేదు- కుర్ర హీరోలను సైతం తన చుట్టూ తిప్పుకున్న రేఖ.





# మాటే మంత్రము... మనసే బంధము...

**సం**గీతంలో సప్త స్వరాలను పలికితే ఎంత శ్రావ్యంగా ఉంటుందో అలాగే మన హృదయం లోంచి పలికే మాట మధురంగా సమ భావనతో ఉంటే, మనలో మనకు మధ్య మమతలు తీయని బంధాలుగా మారి మానవత్వాన్ని వెదజల్లుతాయి.



**వా**క్కు మధురమైతే ప్రతి ఒక్కరూ శారదాదేవి పుత్రులే.

ఆ వాక్కు మధుకరంగా, మనసుకు ఇంపుగా ఉండాలంటే హృదయమనే అద్దం లోంచి మలినమైన విషయాలను, రాగ ద్వేషాలను తొలగించ గలిగితే వాక్కు సుభాషితంగా ఉంటుంది. వాక్కును గుప్తంగా దాచుకుని తూచి తూచి మాట్లాడే వారికి మనసులో అలజడి చేరి మానసిక జబ్బులకు దారితీసే ప్రమాదం ఉందని మానసిన శాస్త్రవేత్తలు ఇటీవల ఒక పరిశోధనలో వెల్లడించారు.

ఆనందాన్ని, ఆరోగ్యాన్నీ, అనురాగాన్నీ కలిగించే మాటల మాధుర్యాలు భగవంతుడు మన కిచ్చిన వరాల మూటలు.

మనం మాట్లాడే మాటలు ఇతరుల హృదయాన్ని స్పందింపజేసే విధంగా ఉండాలి. మనం నలుగురిలో కలిసినప్పుడు అనురాగం, ఆప్యాయతతో మాట్లాడ గలిగితే, ఈర్ష్య, అహంభావం లాంటివి మన మనసులోకి దరి చేరవు.

మనిషి మాట తీరుని బట్టి అతను, లేదా ఆమె తత్వాన్ని అర్థం చేసుకోవచ్చు. మాట్లాడితే చులకన అయిపోతామని కొందరు భావిస్తే, అయిష్టంగా మాట్లాడే వారు మరి కొందరు. తమ గౌరవానికి ఎక్కడ భంగం కలుగుతుందోనని, పలకరించినా విననట్లు ఉండే వాళ్లని కూడా మనం చూస్తుంటాం.

## రకరకాల మనుషులు- తత్వాలు:

### కామెంట్ చేసే వారు:


కొందరు పక్కవారితో మాట్లాడుతున్నప్పుడు కామెంట్స్ చేస్తూ మాట్లాడుతుంటారు. దానివల్ల వారి ఇమేజ్ పెరుగుతుందని వారి ఆలోచన. కానీ ఆ కామెంట్ అవతలి వారిని బాధ పెట్టనంత వరకూ అయితే పరవాలేదు. అదే వారిని

## మాటే మంత్రము... మనసే బంధము...

కించ పరిచేలా ఉంటే వీరి వ్యక్తిత్వమే కలుషితమని అందరికీ అర్థమవుతుంది.

**మధురంగా మాట్లాడే వారు:**

ఎలాంటి పరిస్థితులలో నైనా, ఎటువంటి వారితోనైనా కొందరు మధురంగా అవతలి వారికి ఇబ్బంది కలిగించని రీతిలో మాట్లాడుతుంటారు. అలాంటి వారిని అందరూ గౌర విస్తారు. కానీ కొంతమంది పలుకులలో తీయదనం, హృదయంలో కర్కశత్వం ఉండి మాట్లాడతారు. వీరే తేనె పూసిన కత్తుల లాటి వారు. ఇలాంటి వ్యక్తులతో కొంచెం జాగ్రత్తగా వ్యవహరించాలి



**మనసున మనసై:**

కొందరు తమ మనసులో చెలరేగే భావోద్వేగాలను ఇతరులతో పంచుకుంటారు. 'మనసున మనసై' అన్నట్లు తోటి వారితో మెలుగుతూ వారి కష్ట సుఖాలను కూడా పంచుకుని వారికి చేదోడు వాదోడుగా సహకరిస్తారు. సున్నితమైన మనసు గల వారు మిత భాషిగా ఉంటారు. కొన్ని వేళల్లో ఎదుటి వారి ప్రవర్తన సరళంగా మాట్లాడే వారి మనసును గాయ పరుస్తుంది. విరుద్ధ ప్రవర్తనతో నడుచుకునే వారికి సరైన రీతిలో జ్ఞాన బోధ చేస్తే వారిలో ఆత్మ విశ్లేషణ కలుగుతుంది. తద్వారా తమ తప్పును తెలుసుకుని మృదుభాష మాట్లాడే స్థాయికి చేరుకుంటారు.

**కఠినంగా మాట్లాడే వారు:**

కొందరు ఎదుటి వారు ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నారని కూడా ఆలోచించక కఠినంగా మాట్లాడుతుంటారు. ఇటువంటి వారు నిజాలే చెబుతున్నా అవి పరిస్థితులకు వీలుగా లేనప్పుడు వారంటే అవతలి వ్యక్తులకు వ్యతిరేకత కలుగుతుంది. కఠినంగా వ్యవహరించే వారిలో కార్య దీక్షత, దాపరికం లేని తత్వం ఉంటుందని మానసిక నిపుణులు అంటారు.



**గలగలా మాట్లాడే వారు:**

పది మందిలో ఉన్నా, వంటరిగా ఉన్నా కొందరు గలగలా మాట్లాడేస్తుంటారు. వీరిని గంగతో సమాన మంటారు. వీరు తమ అంతరంగంలో భావాలను విపులంగా పది మంది ఎదుటా నిర్భయంగా చాట గలుగుతారు. ఇలా మాట్లాడే వారిలో కొందరు అధిక ప్రసంగికులు, సొంత సొద వినిపించే వారు కూడా ఉంటారు. ఇటువంటి వారితో కొంచెం దూరంగా ఉండటం ఉత్తమం.

**- జి.విజయా రమణ.**

# మిడ్‌నైట్ ఛానెల్

శరత్కాలం.
నిర్మలంగా వున్న ఆకాశంలో నడుమనున్న పూర్ణచంద్రుడు వెన్నెల కురిపిస్తూ పుడమిని పులకరింపజేస్తున్నాడు.

రాత్రులు మాత్రమే విచ్చుకునే శృంగారపూలు సువాసనలు వెదజల్లుతూ పరిసరాల్ని ఆహ్లాదం చేస్తున్నాయి.

ఉండుండి వీస్తున్న చల్లని గాలి మైమరిపిస్తోంది.

కోడెవయసు జంటలు శృంగార రస ప్రవాహంలో ఓలలాడుతూ... చుంబనం... ఆలింగనం... మైధునాది క్రియల్లో ఒడలు మరచి తనువూ మనసూ తనివి తీరేలా స్వర్గ సౌఖ్యానుభూతుల పారవశ్యంలో తరించిపోవాల్సిన తరుణంలో... ఒకింట్లో-

''ఛీ...ఛీ... వెధవ్వుద్యోగం... మానేస్తానంటే వినరు... పిల్లలు పెద్దవాళ్లయ్యారు... చదువులు కూడా దాదాపు పూర్తయ్యాయి... ఇన్నాళ్లూ వాళ్ల భవిష్యత్తు కోసం గానుగెద్దుల్లా కష్టపడ్డాం. డబ్బు సంపాదన రంధిలో పడి ఏనాడూ సుఖపడింది లేదు. కనీసం ఇప్పటికన్నా ఉద్యోగం మానేస్తానంటే వినరేం''... భర్త చేయి తన నడుం మీద లాండ్ అయి నాట్యం చేయబోయేంతలో విసురుగా తోసి అంది.

''నా మాటిను వసూ... ప్రైవేటు కన్సర్న్ అయినా నీది మంచి జాబ్... చేతులారా సంపాయిస్తున్నావు... డబ్బు చేదా చెప్పు... మనం మంచి ఫ్లాట్ కొనుక్కోవాలి. లగ్జరీస్ అమర్చుకోవాలి... నా మాటిను''.... నడుం మీద మడత నిమురుతూ అన్నాడు.

''ఆ... ప్రతిరోజూ ప్రొద్దున్నా సాయంత్రం కుక్కిన బస్తాలా వుండే ఆర్టీసీలో అష్టకష్టాలు పడి ఆఫీసుకెళ్లొస్తుంటే శరీరం మైనపు ముద్దయి... స్పర్శానుభూతుల్ని ఏనాడో కోల్పోయింది... ఇక్కడ ఇంట్లో చాకిరి... అక్కడ ఆఫీసులో బండ చాకిరి... రోజూ చచ్చిపోతున్నాను... నన్ను పడుకోనీయండి... మళ్లీ తెల్లారంగానే ఉరుకులూ పరుగులూ''... అంది.

''వసూ ప్లీజ్... ఒక్కసారి''

''నాకు విశ్రాంతి కావాలి... హాయిగా రాత్రన్నా ఆదమరిచి పడుకోనివ్వండి... మీద చెయ్యేశారంటే ఊరుకోను...'' గట్టిగా హూంకరించి అటు తిరిగి పడుకుంది.

కోరిక నిలువెల్లా దహిస్తుంటే 'పోన్లే ఉద్యోగం మానేయి' అందామనుకున్నాడు కాని డబ్బు కలవాటైన అతను ఆమాట అన్లేకపోయాడు...

భార్య వంకోసారి చూశాడు... ఒళ్లు మరచి నిద్దరపోతోంది.

చేసేదేం లేక కోరికల్ని అతికష్టం మీద అణచుకుని... ముడుచుకుని పడుకున్నాడు...

☆☆☆

మరో ఇంట్లో-

భర్త కిష్టమైన పదార్థాలన్నీ వేడి వేడిగా చేసి... డైనింగ్ టేబుల్ మీద సర్ది గబగబా స్నానం చేసి.. తెల్ల చీరలో... మల్లెపూలు పెట్టుకుని ... చక్కగా ముస్తాబై, భర్తకోసం ఎదురు చూస్తూ కూర్చుంది ... సాయంత్రం ఏడుగంటల కల్లా ఆమె సమక్షంలో వుంటానని ఫోన్ చేసి మరీ చెప్పాడు... అందుకే ఆ ఎదురుచూపు.

శ్రీకర్ పేరున్న కంపెనీలో మంచి పొజిషన్లో వున్నాడు... అంత